జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




ప్రజాజ్యోతి మహబూబ్‌నగర్ ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు:6

## నామినేషన్లలో పారదర్శకతే లక్ష్యం

- అధికారులు సిద్ధంగా ఉండాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి
- గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత కోసం ఆర్ ఓలకు వెబెక్స్ శిక్షణ ఎన్నికల నిబంధనలపై స్పష్టమైన మార్గదర్శకాలు

6 లో







### గ్రామాల్లో జరుగుతున్న ఏకగ్రీవం

## ఎవరి స్వార్థం కోసం..

- ఏకగ్రీవము చేయమని ఎన్నికల కమిషన్ చెప్పిందా?
- ఏకగ్రీవం ద్వారా వచ్చిన డబ్బులు ఎక్కడికెళుతున్నాయి?



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 29:** తెలంగాణ రాష్ట్రం లోగ్రామ పంచాయతీ ఎన్నికలు ఎందుకు పెడుతున్నట్టు దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి ఎందు కంటే గ్రామపంచాయతీ ఎన్నికలు అనేది గవర్నమెంట్ నిర్ణయించినప్పటికీ ప్రజలు ఏ నాయకునికి ఏ వ్యక్తికి,ఓటు వేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది అనేది ప్రజలకు తెలుసు. జోగులాంబ గద్వాల నియోజకవర్గం మరియు అలంపూర్ నియోజకవర్గం గ్రామాలలో ఉన్న బడా నాయకులు లక్షల లక్షలు వేలంపాట ద్వారా గ్రామాన్ని కొనేస్తున్నారు. అలాంటప్పుడు గ్రామంలో ఉన్న ప్రజలు ఎవరికి ఓటేయాలి అంటే ఇక్కడ అర్థం ఏంది? ఓటు

మిగతా2లో..

## ఐక్యతే ఆయుధం

- తెలంగాణ అలానే సాధించుకున్నాం
- మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్
- దీక్ష దివస్ సందర్భంగా ఉద్యమ స్ఫూర్తిని మరోసారి జ్ఞప్తికి తెచ్చిన బీఆర్ఎస్ నాయకులు



**మహబూబ్ నగర్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని వర్గాలు కలిసి ఐక్యంగా పోరాడినందువల్లనే స్వరాష్ట్రం సాధ్యమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చర్లకొల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి గుర్తు చేశారు. కెసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఉధృతమై ప్రజల నమ్మకం పెరిగిందని, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉద్యమం గట్టి బలాన్ని సంతరించుకుందని తెలిపారు. "కెసీఆర్ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్న సమయంలోనే



తెలంగాణ చరిత్ర మారిపోయింది" అని అన్నారు. ఉద్యమ కాలంలో ఉద్యోగ నేతగా ఉన్న శ్రీనివాస్ గౌడ్, జడ్చర్ల

మిగతా2లో..

## బలవంతపు ఏకగ్రీవాలు వద్దు

### -ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి- మంత్రి జూపల్లి కృష్ణారావు

**విపనగండ్ల (ప్రజా జ్యోతి)** ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల సందర్భంలో కొన్ని గ్రామాలలో వేలం పాటలు, బలవంతపు ఏకగ్రీవాలు జరుగుతున్నాయి అన్న సమాచారం నాకు అందింది. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రజల స్వేచ్ఛకు చైతన్యానికి విరుద్ధం అని వారన్నారు. సర్పంచ్ ఆశావాహులు, ప్రజలతో ఉన్నవారు ప్రజా తీర్పు కోరండి. ప్రజాస్వామ్య తీర్పుతో వచ్చే పదవులను వేలం పాట ద్వారా

మిగతా2 లో..



### దీక్ష దివాస్‌లో కేసీఆర్ పాత్ర ఒక

## సువర్ణ అధ్యాయం



**కొల్లాపూర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి** గోల్కొండ కోటపై నుండి ట్యాంకుబండు వరకు పల్లె పల్లెల నుండి ఢిల్లీ వరకు తెలంగాణ ఆత్మగౌరవాన్ని గొంతు ఎత్తి చాటిన ఉద్యమ నేత కేసీఆర్. భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జననం 17 ఫిబ్రవరి 1954 సంవత్సరంలో జన్మించారు ఆయన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పెట్టడానికి అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొని ఉద్యమ నాయకత్వం ఆమరణ నిరాహార దీక్షతో మొదలు పెట్టి తెలంగాణను సాధించిన

మిగతా2 లో..

# ఐక్యతే ఆయుధం





(మొదటి పేజీ తరువాయి)

శాసనసభ్యునిగా తానే అండగా నిలిచినట్టు గుర్తుచేశారు.

కార్యక్రమానికి ముందు ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కెసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ ఉద్యమం మార్గం మలుపు తిరిగిందని పేర్కొన్నారు. "అదే దీక్ష తెలంగాణ భావాన్ని జ్వాలగా మార్చింది, బెదిరింపులు%ౌ% నిరోధాలు ఉన్నా వెనక్కి తగ్గలేదు" అన్నారు.

ఉద్యమానికి ముందు గ్రామాలు వలస బాట పట్టిన పరిస్థితులు, తాగునీరు – సాగునీరు – కరెంటు వంటి మౌలిక సమస్యలు భాధించిన రోజులు గుర్తుచేశారు. 14ఎఫ్ ఆర్డర్‌తోనే అసలు ఉద్యమ జ్వాల రాజుకుంది, సిద్ధిపేటలో ప్రకటించిన నిరాహార దీక్షే రాష్ట్ర పునర్నిర్మాణానికి బీజం వేసింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసీఆర్ నాయకత్వంలో విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాల రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. "అమలు చేయలేని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌నే ఆశిస్తున్నారని" వ్యాఖ్యానించారు. స్థానిక ఎన్నికల్లో ఉద్యమంలో నిలిచిన, పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలకు హామీ ఇస్తూ భవిష్యత్తు బీఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి వస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, వాల్య నాయక్, ఇంతియాజ్ ఇసాక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యదయ్యా, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కేసి నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, హనువాడ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ నరేందర్ మరియు పలువురు నేతలు పాల్గొన్నారు.

### దీక్ష దివాస్‌లో కేసీఆర్ పాత్ర ఒక

## సువర్ణ అధ్యాయం

(మొదటి పేజీ తరువాయి)




భగీరథుడు ఉద్యమ నాయకత్వం. 2021.2014తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన. ఆ తరువాత 2001 ఏప్రిల్ 21 నాడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి డిప్యూటి స్పీకర్ పదవికి రాజీనామా సమర్పించి26 2001 ఏప్రిల్ 27న నూతనంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నినాదంతో హైదరాబాద్‌లోని జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశాడు27.28 తెలంగాణ ప్రాంత ప్రజలు వివక్షకు గురవుతున్నారని ప్రత్యేక రాష్ట్రమే పరిష్కారమని విశ్వసిస్తున్నారని పేర్కొన్నాడు. 29 తొలిదశ తెలంగాణ ఉద్యమం మలిదశలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ప్రారంభించిన కార్యక్రమాలు కేసీఆర్‌ని ప్రభావితం చేశాయి. 2001లో కొత్తగా ఉత్తరాఖండ్ జార?ండ్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఏర్పాటు తెలంగాణ ఏర్పాటు ఏమీ అసాధ్యం కాదన్న అభిప్రాయం ఏర్పరిచింది అదే సంవత్సరం తెలంగాణ ఉద్యమకారులతో ఏర్పాటుచేసిన సమావేశాల్లో రాష్ట్ర సాధన ఉద్యమం గురించి చర్చించాడు ఇవన్నీ తెలుగుదేశం పార్టీ విడిచిపెట్టి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుచేయాలన్న ఆలోచనను బలపరిచాయి ఈ నిర్ణయం కేసీఆర్ తన రాజకీయ బలాబలాలపై ఉన్న అవగాహన కూడా అంచనా వేసే తీసుకున్నాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడునాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను మంత్రివర్గంలోకి తీసుకోకపోడం30 విద్యుత్తు ఛార్జీల పెంపు వంటివి కేసీఆర్ నిర్ణయంపై ప్రభావం చూపాయి మరోవైపు అప్రతిహతంగా అప్పటికి పదిహేనేళ్ళ పైచిలుకు 5 ఎన్నికల్లో సిద్ధిపేటలో వరుసగా గెలుస్తూండడంతో స్థానికంగా తనకు ఎదురులేదన్న అంచనాకు కూడా వచ్చాడు తెరాస స్థాపనకు ముందు సైద్ధాంతికంగానూ తెలంగాణ ఏర్పాటు దాని అవసరాల గురించి అధ్యయనం చేశాడు. 11.31

అప్పటికే మలిదశలోకి అడుగుపెట్టిన తెలంగాణ ఉద్యమానికి కేసీఆర్ తెరాస స్థాపన అన్నది రాజకీయమైన వ్యక్తీకరణ అయింది. 32 తెరాసను స్థాపించిన 20 రోజులకు 2001 మే 17న తెలంగాణ సింహగర్జన పేరిట భారీ బహిరంగ సభ ఏర్పరిచి తెలంగాణను రాజకీయ పోరాటం ద్వారా సాధిస్తామని ప్రకటించాడు ఆపైన తన వాగ్ధాటికి రాజకీయ వ్యూహాలకు పదును పెట్టుకుంటూ సాగాడు1.2004 ఎన్నికలలో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గం నుండి, కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలుపొందాడు. 33 తెలంగాణ రాష్ట్రం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానంతో ఐదుగురు లోక్‌సభ సభ్యులున్న తెరాస కాంగ్రెస్ నేపథ్యంలోని యుపిఎ కూటమిలో భాగస్వామిగా సంకీర్ణ ప్రభుత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో చేరింది. 34.35 ఈ సందర్భంగా తెరాస నాయకులుగా కేసీఆర్, ఆలె నరేంద్ర కేంద్ర మంత్రులయ్యారు. %ళి36ఠి% 2004 నుండి 2006 వరకు కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా21 పనిచేసిన కేసీఆర్ మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మద్దతిచ్చే విషయంలో కాంగ్రెస్ వ్యవహారం నచ్చకపోవడంతో మంత్రి పదవులకు రాజీనామా చేసి, యూపీఏ నుంచి బయటకు వచ్చాడు 37.38.39 ఈ సమయంలో మంత్రి పదవులతో పాటు లోక్‌సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి ఉపఎన్నికలలో కరీంనగర్ స్థానం నుండి మళ్ళీ పోటీచేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన టి. జీవన్ రెడ్డిపై రెండు లక్షలకు పైగా భారీ మెజారిటీతో విజయం సాధించాడు. 2008లో మళ్ళీ రాష్ట్రమంతటా తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు చేసిన రాజీనామాతో జరిగిన ఉప ఎన్నికలలో మళ్ళీ కరీంనగర్ లోక్‌సభ స్థానం నుండి పోటీచేసి 15000కు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. 40 15వ లోక్‌సభ ఎన్నికలలో మహబూబ్ నగర్ లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విఠల్ రావుపై గెలుపొందాడు. 41 జనరల్ ఎన్నికల్లోనే కాకుండా పలుమార్లు రాజీనామాలు చేయగా వచ్చిన ఉప ఎన్నికల్లో కూడా కేసీఆర్‌ను తిరిగి భారీ మెజారిటీలతో ఎన్నుకుని ప్రజలు విజయాలు కట్టబెట్టారు11 ఒక దశలో రాజీనామా కేసీఆర్‌కు రాజకీయంగా పెద్ద అస్త్రంగా మారిందినిరాహార దీక్ష, పోరాటం రాష్ట్ర సాధన2009 నవంబరు 29న కేసీఆర్ తెలంగాణ సాధన లక్ష్యంగాభారతపార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టడానికి కరీంనగర్ నుండి సిద్ధిపేట దీక్షాస్థలికిబయలుదేరుతుండగా మధ్యలో కరీంనగర్ దగ్గరలోని అలుగునూరు వద్ద పోలీసులు అరెస్టుచేసి ఖమ్మం పట్టణానికి తరలించారు నోట్స్ 2అదే రోజున పోలీసులు దీక్ష భగ్నం చేసి ఖమ్మం సబ్ జైలుకు తరలించి 29,30 తేదీల్లో బంధించారు 30న జైల్లోనే నిరాహార దీక్ష కొనసాగించడంతో అక్కడ నుంచి ప్రభుత్వాసుపత్రికి కేసీఆర్‌నితరలించారు. 42ఆయన నిరాహార దీక్ష ప్రారంభించి 11 రోజుల తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఒకే చెప్పింది. 43

2014 మే 16న కేసీఆర్ 19,391 మెజారిటీతో గజ్వేల్నుండిఎమ్మెల్యేగానూ, 397,029 మెజారిటీతో మెదక్. నుండిఎంపీగానూఎన్నికయ్యాడు44తెలంగాణలో 15ఏళ్ళకు పైగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించిన టీఆర్ఎస్ 17 లోక్‌సభ స్థానాల్లో 11.119 అసెంబ్లీస్థానాల్లో63స్థానాల్లో విజయం సాధించి అత్యధిక ఓట్లను సాధించిన పార్టీగా అవతరించింది. 45

జాతీయ రాజకీయాలు

2019 మే లో 2019 భారత సార్వత్రిక ఎన్నికలకు ముందు కేసీఆర్ ఇతర ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఫెడరల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడానికిప్రయత్నించాడు.





## బలవంతపు ఏకగ్రీవాలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

పొందే వ్యక్తులు నా దగ్గరకు రావద్దు. పల్లెలు దేశ ప్రగతికి పట్టుకొమ్మలు అలాంటి పల్లెల్లో ప్రజాస్వామ్యం పరడవిల్లాలి కానీ, ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా ఇద్దరు వ్యక్తులు లేదా, ప్రజా తీర్పులపై విలువ లేని నాయకస్వామ్యం ప్రజల చైతన్యాన్ని కాలరాసే విధంగా వేలంపాటల ద్వారా పదవులు పొందడం ఏకగ్రీవం కాదు, ఈ చర్య ఆధిపత్యం చేసే వ్యక్తుల తీర్పు అవుతుందే కాని ఏకగ్రీవం కాదు. బలవంతపు వేలంపాటల ద్వారా పదవులు దక్కించుకున్నవారు, ప్రజల కష్టాల్లో భాగస్తులు కాలేరు, ప్రజాస్వామ్యాన్ని గౌరవించలేరు. నియంతలుగా మారి ఏకోన్ముఖ పాలన చేస్తారు. గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించలేరు,ఇది ధనస్వామ్యం అవుతుంది తప్పా ప్రజాస్వామ్యపు తీర్పు కాదు. ప్రజాస్వామ్య ప్రక్రియను వేలం సరుకు గా మార్చడాని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. పౌరునికి ఓటు భారత రాజ్యాంగం కల్పించిన ఆయుధం దానిని ఏకగ్రీవాల పేరుతో వేలంపాటలో నిర్వీర్యం చేయడం సరికాదని అనుకుంటున్నాను. ఓటు అడగడానికి ఈ సందర్భంగా నాయకులు ఓటరును కలిసే ఎంతో ఉన్నతమైన మార్గం. ఓటరతో ఎన్నో ఆలోచనలు పంచుకునే ప్రజాస్వామ్య వేదిక, అలాంటి వేదికను ధన బలంతో కూల్చడం సరికాదు. కాబట్టి ఏ రాజకీయ పదవి అయిన ప్రజల మద్దతుతో రావాలి, డబ్బుతో కాదు, బలవంతపు వేలంతో కాదు. నిజమైన ఏకగ్రీవం ప్రజల ఏకాభిప్రాయంతో ఆ నాయకుని ప్రజాసేవను గుర్తించి జరగాలి కానీ, ధనస్వామ్యపు వేలంపాటల ద్వారా కాదు కాబట్టి ఇది ఏకగ్రీవం కానే కాదు. నియోజకవర్గంలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఏ ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా తమ అభిప్రాయం ప్రకారం ఓటు వేసి సర్పంచులను ఎన్నుకోండి. వేలం పాటలు, ధన ప్రలోభాలు అభివృద్ధిని భంగ పరుస్తాయని గుర్తుచేసుకోండి. ఓటు సామాన్యుని ఆయుధమని చెప్పిన అంబేద్కర్ ఆలోచనను గౌరవించాలని,ప్రజల కొరకు, ప్రజలచేత, ప్రజలకోసం ఎన్నుకోబడి వారి కోసం పనిచేసే వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యవస్థని చెప్పిన అబ్రహం లింకన్ మనకు ఆదర్శం కావాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ పారదర్శక ఎన్నికల ద్వారా నిజమైన నాయకులను ముందుకు తీసుకురావాలని వారు అన్నారు. ప్రజాతీర్పుల స్థానంలో వేలంపాట సంస్కృతిని, ధన బల ప్రయోగాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం"మన గ్రామాలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలుగా నిలవాలని కోరుకుంటూ ప్రజల ద్వారా ఎన్నుకోబడ్డ నాయకులు నా ముందుకు రావాలి, ధనస్వామ్యంతో వేలంపాట ద్వారా పదవులను పొందాలనుకునే వ్యక్తులు నా దరికి రావద్దని గుర్తు చేస్తున్నాను.

### గ్రామాల్లో జరుగుతున్న ఏకగ్రీవం

## ఎవరి స్వార్థం కోసం..

(మొదటి పేజీ తరువాయి)

ఆ గ్రామానికి లేదు అని అర్థం అంతే కదా వేలంపాట ద్వారా గ్రామాన్ని కొన్న తర్వాత గ్రామ ప్రజలు ఎవరికి ఓటు వేయాలి అవసరం లేదు మరి అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గ్రామాలలో ఎక్కడ కూడా అవినీతి జరగకుండా వేలం పాట జరగకుండా ఏకగ్రీవం జరగకుండా సామాన్య ప్రజలు ఎన్నుకున్న వారికి ఓటు వేస్తారు అనే విధానం బట్టి ఎన్నికలు జరిగించడానికి సంసిద్ధమయింది. మరి అలాంటప్పుడు మరి గవర్నమెంట్ ను కూడా ధిక్కరిస్తున్నట్టనే కదా. మరి అలాంటప్పుడు అధికారులు ఏం చేస్తున్నట్టు ఇప్పుడు డబ్బున్న బడా నాయకులు వేలం పాటలు పాడి గ్రామం కొనేస్తారు ఆడబ్బు ఎక్కడ చె%శీ%దుతుంది ? ఆ డబ్బు ఎవరికి చెందుతుంది ? ఆ డబ్బు ద్వారా ఏంపని చేస్తారు ? ఆ డబ్బు ద్వారా ఏం అభివృద్ధి చెందుతుంది ? అనేది కూడా స్పష్టంగా గ్రామ ప్రజలకు తెలియాలి. నేరుగాగా ప్రభుత్వమే మీ గ్రామంలో ఎలాంటి ఓటు జరగదు ఏక%శీ%గా ఫలాని వ్యక్తిని మేమే ఎన్నుకున్నామని చెప్పండి. మీరే ఎన్నుకొని ఆ డబ్బు గ్రామపంచాయతీకి ఇచ్చి ఆ గ్రామ పంచాయతీకి ఏం పనులు చేస్తారో మీ ద్వారానే చెప్పండి. డబ్బున్న నాయకులు వేలం పాటలు పాడి ఈ విధంగా చేస్తూ ఉంటే సామాన్య ప్రజలు అణగారిన వ్యక్తులు ఎవరు కూడా సర్పంచులకు దిగకూడదా ? డబ్బున్న నాయకుడే దిగితే మరి లేనోడిని పరిస్థితి ఏమిటి ? డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని అవమాన పరచడానికా ? అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగంలో ప్రతి వ్యక్తికి ఓటు అనే ఆయుధాన్ని ప్రజలకు ఇచ్చాడు. ఆ ఆయుధాన్ని బడా నాయకులు దుర్వినియోగం చేస్తూ డబ్బు ఆశ చూపించి కొందరిని బడా నాయకులను వెంటబెట్టుకొని ఆ వ్యక్తుల ద్వారా గ్రామాన్ని ప్రజలను మభ్యపెడుతూ డబ్బు ఆశ చూపించి వారిని ఎదోవిధంగా మాయ చేస్తూ గ్రామాన్ని దుర్వినియోగం చేయడానికి పునుకుంటున్నారు. గ్రామం కొరకు గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ చేయాలని ఆశావాహులు ఆశయములను తొక్కేస్తున్నారు. డబ్బున్నవారే సర్పంచ్లు అయితే మరి మిగతావారు గ్రామానికి అవసరం లేదా ఒకసారి ప్రభుత్వం కూడా ఆలోచన చేయాలి. ఇలా డబ్బున్న వ్యక్తులే గ్రామాల్లో బరిలోకి దిగితే మరి మిగతావారు ఎందుకు సామాన్య ప్రజల యొక్క పరిస్థితి ఏమిటి? నాయకులే డబ్బున్న వారిని గ్రామాల్లో పెడితే మరి డబ్బు లేని పరిస్థితి ఏంటి? అంటే దీనిబట్టు చూస్తే ఉన్నవాడు ఉన్నట్టుగానే ఉండాలా లేని వాడు లేనట్టుగానే ఉండాలా అనే అర్థమవుతుంది. ప్రభుత్వ అధికారులు కూడా గ్రామాలలో జరుగుతున్నటువంటి మోసపూరిత ఏకగ్రీవాన్ని చూడనట్టుగా వెళ్ళిపోతున్నారు. అంతేగాని గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన కొందరు బడా నాయకులు ఊరిలోని కొందరు పెద్దలను వారికి అనుకూలంగా మలచుకొని గ్రామాల్లో ప్రజలను మభ్యపెడుతూ ఏకగ్రీవం అనే నాటకానికి తెరలేపుతున్నారు. కావున ప్రజలు మేలుకొని దుర్బుద్ధితో ఏకగ్రీవమనే నాటకానికి స్వస్తి పలికి నిజమైన నాయకునికి పట్టం కట్టాల్సింగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# దీక్ష దివాస్ కార్యక్రమం

**గద్వాల (ప్రజాజ్యోతి) నవంబర్ 29:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు ఆలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు,గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు, ఆంజనేయులు గౌడ్ గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవులు పాల్గొని ముందుగా తెలంగాణ తల్లికి పూలమాలవేసి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించరు. దీక్ష దివాస్ కార్యక్రమం ప్రారంభించిన తర్వాత వారు మాట్లాడుతూ.. దీక్షా -దివాస్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య కారణమైన దీక్ష దివస్ ను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్న సంగతి తెలిసిందే,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2009 నవంబర్ 29 రోజున దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్ర సాధనలో ఇది ఒక ముఖ్యమైన ఘట్టం కేసిఆర్ చేపట్టిన నిరాహార దీక్షతో



తెలంగాణ సమాజం యావత్తు కదిలి రణరంగంగా మారి కేంద్ర కృషి ప్రభుత్వాన్ని కదిలిచ్చి రాష్ట్రాన్ని ప్రకటింప చేసింది. మళ్ళీ ప్రభుత్వం వెనుదిరిగిన సకల జన సమ్మెతో ప్రజల భాగస్వామ్యంతో విద్యార్థుల అమరత్వంతో తెలంగాణ ఏర్పాటు అయ్యిందని. దీక్షా దివస్ కు ప్రాముఖ్యత ఏర్పడిందని కేసీఆర్ నిరాహార దీక్షను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఎందరో ప్రాణాల త్యాగాల వల్ల విద్యార్థుల అమరత్వాన్ని గుర్తు





చేసుకుంటూ ప్రతి సంవత్సరం నవంబర్ 29వ తేదీన దీక్ష దివస్ ను బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు పార్టీ అభిమానులు జరుపుకుంటున్నామని వారు ఈ దీక్ష దివాస్ కార్యక్రమం గురించి వివరించారు.
ఈ దీక్ష -దివాస్ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ గట్టు మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల, నాగర్ దొడ్డి వెంకట రాముడు,కూర్వ పల్లయ్య,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## వేముల పెద్ద నారాయణ భౌతిక కాయనికి పూలమాలతో నివాళులు అర్పించిన మంత్రి జూపలి



**కొల్లాపూర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి**
మున్సిపాలిటీ 20వార్డుకు చెందిన వేముల పెద్ద నారాయణ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందారు .విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు వేముల పెద్ద నారాయణ పార్థిహ దేహానికి పూల మాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలోమంత్రి తో పాటు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ సుమలత శేషంధ్రప్రసాద్ చేరిక



**కొల్లాపూర్ నవంబర్ 29 ప్రజాజ్యోతి**
పెంట్లవెల్లి మండల కేంద్రం భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోపెంట్లవెల్లి కాంగ్రెస్ పార్టీ. మాజీ ఎంపీటీసీ బైరోజు. సుమలతశేషంధ్రప్రసాద్ బిఆర్ఎస్ పార్టీలో శనివారం రోజు జాయినింగ్ అయ్యారు. మాజీ ఎంపీటీసీ బైరోజు సుమలతశేషంధ్రప్రసాద్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతుంటే సొంత ఇంటికి వచ్చినట్లు ఉంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తాను. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్, సురేందర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు, మాజీ సర్పంచ్ విజయ్, డైరెక్టర్ రఫీ తదితరులు పాలుగోన్నారు.

# మంత్రోనిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామికీ ప్రత్యేక పూజలు





**ధన్వాడ 29నవంబర్ (ప్రజా జ్యోతి)**
మంత్రోనిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామివారి ఆలయంలో శనివారం రోజునా ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహి ంచారు ఈ పూజ కార్యక్రమం లో పూజారులు అర్చకులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు కలిసి ఉదయం నుంచి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచి పుష్పాలతో అలంకరించారు



అనంతరం పురోహితుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకం అర్చన హనుమాన్ చాలీసా పారాయణం వంటి కార్యక్రమాలు జరిగాయిగ్రామ ప్రజలు సమిష్టిగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు గ్రామంలోని శాంతి సౌభాగ్యం వర్షాభివృద్ధి కోసం ప్రత్యేక హోమం కూడా నిర్వహించారు అనంతరం అన్నదానం ఏర్పాటు చేయగా వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారుసాంప్రదాయ వైభవంతో జరిగిన ఈ పూజల వల్ల గ్రామమంతా ఉత్సవ వాతావరణం నెలకొంది గ్రామ పెద్దలు ప్రతీ ఏటా ఇలాంటి కార్యక్రమాలను మరింత పెద్ద ఎత్తున నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు

## ప్రజావాణి రద్దు

**గద్వాల నవంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



2వ,సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు- 2025 దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని,ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## నేడే శ్రీ పడమటి ఆంజనేయస్వామి పవిత్రమైన పుష్కరిణి ప్రారంభం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):**
నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన అతి పురాతనమైన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కొన్ని వందల సంవత్సరాల నాటి కోనేరు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉన్న కోనేరును రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సంకల్పంతో ఆరు నెలలలోపే పునరుద్ధరణ పనులు పూర్తిచేసి పుష్కరిణిని సుందరీకరణ చేసి భక్తులకు అందుబాటులో తీసుకురావడం జరిగింది. కోనేటిలోకి అడుగుపెట్టగానే మంచు కుండలు పచ్చని చెట్లు మధ్య ధ్యానం చేస్తున్నటువంటి యోగాంజనేయ స్వామి భక్తులకు దర్శనమిస్తారు. కోనేరు పనులు పూర్తయిన సందర్భంగా రేపు ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి ఆధ్వర్యంలో వేద పండితులచే కూప శాంతి నిర్వహించడంతో పాటు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు కోనేటి



స్థానం చేయించి పుష్కరిణి ప్రారంభించడం జరుగుతుంది అంతరం బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు ఇట్టి పవిత్ర కోనేటిలో స్థానాలు ఆచరించి స్వామివారిని దర్శనం చేసుకుంటే స్వామి వారు కోరిన కోరికలు తీరుస్తారని ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి, వేద పండితులు రాఘవేంద్ర చార్యులు తెలిపారు.



# గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### గ్రామంలో ఎక్కడ అవాంఛనీయమైనటువంటి సంఘటనలు జరగకూడదు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 29:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇటిక్యాల మండలంని బూడా రెడ్డిపల్లి గ్రామంలో ఇటిక్యాల ఎస్ ఐ కె.రవి కానిస్టేబుల్ శ్రీను, మహేష్‌తో గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ..మీ గ్రామములో ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని ప్రజలకు హెచ్చరించడం జరిగింది.

## నేటి నుండి రెండో విడత నామినేషన్లు




**మల్దకల్ నవంబర్ 29(ప్రజా జ్యోతి డివిజన్):** మల్దకల్ మండలంలోనిగ్రామపంచాయతీ ఎన్నికలకు రెండో విడత నామినేషన్ల ఈనెల30నుండి ఎన్నికల నోటీసు జారీ ఉదయం 10:30 నుంచి సాయంత్రం5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ,2 ననామినేషన్ల చివరి రోజు,3న నామినేషన్ల పరిశీలన, వచ్చేనెలఈనెల 6న నామినేషన్లు ఉపసంహరణ, తుది జాబితా ప్రకటన,14న పోలింగ్,సమయం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం 2 నుండి ఓట్ల లెక్కింపు,మండలంలో 7 నామినేషన్ల కేంద్రాలను కేటాయించారు.ఎల్కూరు నామినేషన్ కేంద్రంలో ఎల్కూరు,నీల్లిపల్లి,మల్లెందొడ్డి, నాగర్ దొడ్డి నామినేషన్ కేంద్రంలో నాగర్ దొడ్డి, విఠలాపురం,తాటికుంట నామినేషన్ కేంద్రంలో తాటికుంట,కుర్తి రావులచెరువు,శేషంపల్లి, మల్దకల్ ఒకటి కేంద్రంలో మల్దకల్,మద్దెలబండ, మల్దకల్ 2 కేంద్రంలో పెద్దొడ్డి, చర్లగార్ల పాడు,పెద్దతండా, బిజ్వారం కేంద్రంలో బిజ్వారం, మేకలసోంపల్లి,దాసరిపల్లి, పెద్దపల్లి కేంద్రంలో పెద్దపల్లి, పాల్వాయి,పావనంపల్లి, అమరవాయి కేంద్రంలో అమరవాయి,సద్దలోనిపల్లి, మంగంపేట,నేతువానీపల్లి గ్రామాల చెందిన అభ్యర్థులు నామినేషన్లు వెయ్యనున్నారు. 25 గ్రామపంచాయతీలో గాను 242 వార్డులు ఉన్నాయి. శనివారము ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు ఎలక్షన్ సామాగ్రిని అందజేశారు.

## మండలంలోని 10 క్లస్టర్లలో జీపీ నామినేషన్ ప్రక్రియ నేడు ఉదయం ప్రారంభం



**దామరగిద్ద నవంబర్ 29(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని 30 గ్రామపంచాయతిలకు 10 క్లస్టర్ లో సంబంధించిన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ ప్రక్రియ నేడు ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో సాయి లక్ష్మి తెలిపారు. ప్రతి క్లస్టర్‌కు అనుబంధంగా ఉన్న గ్రామాలకు చెందిన అభ్యర్థులు ఆయా క్లస్టర్ హెడ్‌క్వార్టర్‌లో నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది.క్లస్టర్ వారీగా నామినేషన్లు స్వీకరించబడే గ్రామాలు ఇలా ఉన్నాయి:1.సజనాపూర్ క్లస్టర్: లింగారెడ్డిపల్లి, పిడెంపల్లి, సజనాపూర్2.దేశాయిపల్లి క్లస్టర్: దేశాయిపల్లి, అయ్యవారిపల్లి, మూసాపేట్3.కానుకుర్తి క్లస్టర్: కానుకుర్తి, గడిమున్కన్‌పల్లి, ఉడుమల్గిద్ద4.క్యాతనపల్లి క్లస్టర్: బాపనపల్లి, కందినపల్లి, క్యాతనపల్లి5.కంసాన్పల్లి క్లస్టర్: కంసాన్పల్లి, వత్తుగుండ్ల, వత్తుగుండ్ల తండా 6.మొగల్‌మడక క్లస్టర్: మొగల్‌మడక, సుద్దబండ, అన్నసాగర్7.ఆశన్‌పల్లి క్లస్టర్: ఆశన్‌పల్లి, చాకలివానిపల్లి, ఎల్సన్‌పల్లి8.విఠలాపూర్ క్లస్టర్: విఠలాపూర్, గత్ప, ఉల్లిగుండం9.దామరగిద్ద క్లస్టర్: దామరగిద్ద, దామరగిద్ద తండా, మద్దెల్ బీడ్10.లోకుర్తి క్లస్టర్: లోకుర్తి, నర్సాపూర్, మల్రెడ్డిపల్లి
మండల వ్యాప్తంగా అన్ని పది క్లస్టర్లలో నామినేషన్ ప్రక్రియ ఒకేసారి నేడు ఉదయం ప్రారంభం కానుండడంతో అభ్యర్థుల్లో ఉత్సాహం నెలకొంది.

# ఆంజనేయస్వామి వారి కార్తీకమాసం అఖండభజన మహోత్సవం

### ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్

**కొల్లాపూర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి**

మున్సిపల్ పట్టణం టౌన్ పరిధిలో శనివారం హనుమాన్ ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు ఆంజనేయ స్వామి ఆలయంలో నందు సత్యనారాయణ స్వామి వారి వ్రతములో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తదుపరి ఆంజనేయ స్వామిని దర్శించుకొని కొల్లాపూర్ ప్రాంత ప్రజలపై స్వామివారి దివ్యఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగడాల శ్రీనివాస్.అనంతరం పూజచేసిన తర్వాత ఆలయకమిటీ సభ్యులు ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ని శాలువాతో సత్కరించారు.వారితో పాటుగా డాక్టర్ పగిడాల సాయిధీరాజ్, ఆలయకమిటి చైర్మెన్ నరేందర్ రెడ్డి,మాజీవార్డు కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్,మాజీవార్డు కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్,కిరణ్ తేజ గౌడ్,పొట్టినేని గోపాలకృష్ణనాయుడు,ఉడత రామస్వామి యాదవ్,బెమిని కురుమయ్య,రామేశ్వర్



యాదవ్,వెంకటకృష్ణ రెడ్డి ఏలూరు,తాళ్ళ కృష్ణ,చందన్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,జగదీష్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,గూడెం రాముడు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**కొల్లాపూర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి**

పట్టణ కేంద్రంలో 1994 సంవత్సరంలో పగడాల రూలర్ డెవలప్మెంట్ హాస్పిటల్ ప్రారంభించి కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ఏడు తాలూకాల గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అప్పె ండెక్స్ ఆపరేషన్లు మహిళలకు కాను కలు ఉచిత ఆపరేషన్లు వృద్ధులకు రక్త పరీక్షలు కంటి పరీక్షలు ఉచిత వైద్య సేవలు అందించిన డాక్టర్ పగడాల శ్రీనివాస్ వారి జన్మదిన వేడుకలను కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ప్రజలు అభిమానులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియపరిచారు. బీసీ ముదిరాజ్ తెలుగు జాతి వారసుడుగా నవంబర్ 21 రోజున ప్రపంచ నృత్యకార దినోత్సవం కొల్లాపూర్ నియోజక వర్గంలో వేలాది మందితో బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎన్నో ఒడిదుడుకులు



ఎదుర్కొని ఒక తాటి మీదికి అన్ని పార్టీలను ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి తీసుకు వచ్చి సభా వేదికను అలంకరించి అందరి తెలుగు వారికి పరిచయం చేసింది బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వ బహిరంగ సభ వేదిక పై నుండి మాట్లాడారు. మా తెలుగుజాతి జాతీయ వెనకబడిన జాతీయ అని గలమెత్తిన.ప్రజా వైద్యులు డాక్టర్ పగడాల శ్రీనివాస్ ప్రజా వైద్యవృత్తిలో కొల్లాపూర్ నియోజక వర్గానికి అనేక ఉచిత సేవలు అందించారు.



చుట్టుముట్టు పక్కల గ్రామాలలో ఎవరికి యాపతో వచ్చిన ఆయన దగ్గరికి వెళ్లిన క్షణమే ఆయనకు తోచినంత సహాయము విద్య వైద్య ఉపాధి రంగంలో అనేక సేవలు అందించారు. రాజకీయ ప్రస్తావనం 2023 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో జాయినింగ్ అయి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎలా లేని సేవలు అందించి ఒకపక్క ప్రజా వైద్య వృత్తిని కొనసాగిస్తూ మరో పక్క కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ తాలూకాలో తన వంతుగా పార్టీని బలోపేతం చేసి పార్టీని ముందు దిశగా కొనసాగించి గ్రామాలలో మరింత అభిమానాన్ని పెంచుకున్న నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగడాల శ్రీనివాస్. కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగడాల శ్రీనివాసు జన్మదిన వేడుకలను ఘనంగా చేసుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచిన స్థానిక ప్రజలు కార్యకర్తలు. ఆ దేవుని ఆశీస్సులు 100 ఏళ్ళు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దుర్గామాత దగ్గర పూజలు నిర్వహించిన ఆయన అభిమానులు కార్యకర్తలు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి కి ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీలో తగిన స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీని కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న స్థానిక ప్రజలు కార్యకర్తలు అభిమానులు కోరారు.

# బెక్కెం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

**చిన్నంబావి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కే%శీ% గ్రామంలో జరిగిన "పౌరహక్కుల దినోత్సవం"చిన్నబావి :మండల పరిధిలోని బెక్కే%శీ% గ్రామంలో శనివారం ఉదయం "పౌరహక్కుల దినోత్సవం"మండల అధికారులు,గ్రామ షెడ్యూల్డ్ కులాల ప్రజల మధ్య ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మండల రెవిన్యూ ఆర్.ఐ రాములు మాట్లాడుతూ – మీకు గ్రామంలో అంటరానితనానికి సంబందించి ఎలాంటి సమస్యలున్నా మాకు తెలియజేస్తే పై రెవిన్యూ మరియు పోలీస్ అధికారులకు తెలియజేసి,మీ సమస్య పరిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.అనంతరం కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – ప్రతి ఒక్క షెడ్యూల్ కులాల విద్యార్థి చదువుకుని చైతన్యవ%శీ% తులైతే ఇలాంటి అంటరానితనం అనే పదాన్ని డిక్షనరీ నుంచే శాశ్వతంగా తొలగించవచ్చు. ఈనాడు దేశంలో ఈ సమస్య నుంచి 90% బయటపడగలిగాము. ఇంకా 10% మాత్రమే అప్పుడప్పుడు కనపడుతుంది.ప్రతి ఒక్కరు అక్షరాస్యులైతే ఆ పది శాతాన్ని కూడా రూపుమాపగలం.ఆ రోజుల్లో దళితులు పడ్డ కష్టాలు,నష్టాలు,పడ్డ కష్టాలు, అనుమానాలను అనుభవజ్ఞులైన పెద్దలు చెప్తుంటే వింటూనే ఉంటాము.మిగతా కులాల వాళ్ళు అంతా కలసి మిమ్మల్ని మంచి నీళ్ల బావుల దగ్గరికినీళ్ల కోసం రానివ్వకపోవడం,వారిని ముట్టుకోక దూరంగా ఉంచడం,కులం పేరుతో దూషి%శీ%చడం,వాళ్ళచేత అడ్డమైన నీచపు పనులు చేయించడం,సాటి మనుషుల్లా కాకుండా హీనంగా చూడటం లాంటి పనులు చేసేవారని విన్నాము.అయితే,ఈనాడు విద్యతో వచ్చిన వివేకం,విచక్షణ జ్ఞానం,ఆలోచనలో వచ్చిన విచక్షణ జ్ఞానం వలన అలాంటి దురాచారాలకు చాలా వరకు దూరమై ఇంచుమించు అన్ని గ్రామాలలో అందరు కలసి,మెలసి జీవిస్తూ,గ్రామ అభివృద్ధికి కలసి కట్టుగా కృషి చేయడం అభినందించదగిన విషయం.ఈ మార్పు అంతా ముఖ్యంగా ఒక్క విద్య ద్వారానే వచ్చింది.విద్యకు అంతటి శక్తి ఉంది.పౌరహక్కుల దినోత్సవం ప్రారంభం నుంచి ఈనాటి వరకు ప్రతినెలా క్రమం తప్పకుండ ప్రతినెలా ఏదో ఒక గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమానికి వెళ్తుంటాను.కానీ,ఏ ఒక్క ఊరిలో కూడా మా ఊర్లో అంటరానితనం పాటిస్తున్నారు అని ఏ ఒక్కరు కూడా చెప్పకపోవడం సమాజంలో వచ్చిన మార్పుకు నిదర్శనం.ఇకముందు కూడా గ్రామస్తులందరు ఇలాగే కలసి,మెలసి ముందుకు సాగి,గ్రామాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ పెద్దలు,యువత స్పందించి అంటరానితనం పట్ల తమ అనుభవాలు,అభిప్రాయాలు క్లుప్తంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆర్.ఐ రాములు,కొప్పునూర్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,యువత,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు గురువులను గౌరవించాలి : కల్నన్ కృష్ణారావు

- వావ్ అనిపించిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం
- జనసిస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో అవిరా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించిన యాజమాన్యం





వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్

హైదరాబాద్ ఆల్వాల్ లో జనసిస్ నోవానోవా ఇంటర్నేషనల్ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత జి. కృష్ణారావు, జెనెసిస్ పాఠశాల వ్యవస్థాపకులు చైర్మన్ జయపాల్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ అఖిల రెడ్డి, మోటివేటర్, ఉపన్యాసకులు వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్రాంత జీకే రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులను విద్యార్థులు అన్నివేళలా గౌరవించాలని, విద్యార్థులు క్రమశిక్షణ తమ ఉపాధ్యాయులను చూసి నేర్చుకోవాలని అన్నారు. డైరెక్టర్ అఖిల రెడ్డి మాట్లాడుతూ జనసిస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆవిరా అని ఈ కార్యక్రమానికి పేరు పెట్టడానికి కారణాలు వివరించారు. అవిరా అంటే వింగ్స్ అని అర్థమని విద్యార్థులు పక్షుల మాదిరిగా జీవితంలో చదువు క్రమశిక్షణ అనే రెక్కలతో జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాఠశాల యాజమాన్యం సలహాలు సూచనలు పాటిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలని అప్పుడే విద్యార్థులు జీవితంలో విజయం సాధిస్తారని అన్నారు. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ నమ్మకంతో విద్యను నేర్చుకోవాలని, నమ్మకం మీ మనసులో ఉంటే విజయం మీ చెంతకు చేరుతుందని అన్నారు. జనసిస్ పాఠశాల వ్యవస్థాపకులు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు జనసిస్ పాఠశాలలో విద్యార్థులకు చదువుతూపాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ఉత్సాహ పరుస్తున్నామని అన్నారు. విద్యార్థులకు నాణ్యత మైన విద్యను అందిస్తున్నామని, వార్షిక ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలను బోధిస్తూ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తూ రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో మా విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా రెడ్డి, వివిధ జనసిస్ పాఠశాల శాఖల ప్రధానోపాధ్యాయులు, డైరెక్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రథమంగా స్వాగత నాట్యం భరతనాట్యం, ఉట్టిపడే ఉట్టిపడేటట్టుగా చేసిన విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించాయి.

## జాతీయస్థాయిలో ప్రతిభా చాటిన విద్యార్థి అభినందించిన జిల్లా కలెక్టర్





నాగర్ కర్నూల్ నవంబర్ 29 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)

జి.ఎస్.సి. బాయ్స్ హాస్టల్, బల్మూర్‌కు చెందిన పదవ తరగతి బోర్డర్ శ్రీ గగన్ చంద్ర కొత్త ఆవిష్కరణతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థి జి.ఎస్.సి. బాయ్స్ హాస్టల్, బల్మూర్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థి గగన్ చంద్ర రూపొందించిన ట్రైమోడ్ సైకిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సైకిల్‌ను మూడు విధాలుగా నడిపే విధంగా విద్యార్థి ఆవిష్కరించాడు (ఎలక్ట్రిక్ ఛార్జింగ్ విధానం 2. సోలార్ సిస్టమ్ ద్వారా నడిచే విధానం 3. పెడలింగ్ (కాలుతో నడిపే సాధారణ పద్ధతి)ఈ వినూత్న ఆవిష్కరణకు గాను ఆయన జాతీయ స్థాయి యంగ్ ఇండియా అవార్డు అందుకొని రాష్ట్రానికి, జిల్లాకు గౌరవం తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గగన్ చంద్రను సత్కరించి అభినం దించారు. కార్యక్రమంలో డి ఎస్ సి డి ఓ శ్రీ కె. ఉమాపతి, పందు, హెచ్ డబ్ల్యు ఓ కృష్ణయ్య, విద్యార్థి తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 17% రిజర్వేషన్ ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసింది: బీజేపీ నేతలు



చిన్నంబావి నవంబర్ 29 (ప్రజాజ్యోతి):

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత రాజకీయాలు చేస్తోందని బీజేపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చిన్నంబావి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ, "రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొడుతూ డ్రామాలు ఆడింది. బీసీ వర్గాలు ఇక కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడానికి సిద్ధమయ్యాయి" అని అన్నారు. గ్రామాల్లో గతంలో పనిచేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వకపోవడంతో పలువురు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వచ్చిందని, వచ్చిన నిధులను కుండా ఖర్చుచేయకుండా ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో వార్డు నెంబర్లు , సర్పంచ్, స్థానాలన్నీ బీజేపీ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42% స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, రెండు సంవత్సరాలుగా డ్రామాలు చేసి ఇప్పుడు 17% మాత్రమే ఇచ్చింది. కొన్ని జిల్లాల్లో 21% మాత్రమే ఉంది. బీసీలను పూర్తిగా మోసం చేశారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ బిల్లులు క్లియర్ చేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు జరపకపోవడంతో పంచాయతీలలో పారిశుధ్య సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని విమర్శించారు. రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ,

"తెలంగాణలో బీసీల పేరుతో ఇంత పెద్ద మోసం చేసిన పార్టీ చరిత్రలో ఎప్పుడూ లేదు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 33% ఇచ్చి ఉండగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని కుదించి 17% కి తగ్గించింది. బీసీ నాయకులు, ప్రజలు కనీసం ఇప్పుడు అయినా ఈ ప్రభుత్వ మోసాన్ని గుర్తించాలి" అని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "గ్రామ పంచాయతీలకు కేంద్రం నుండి వచ్చే రూ. 3000 కోట్ల నిధులను సకాలంలో వినియోగించుకోవడానికే అతి త్వరితగతిన ఎన్నికలు నిర్వహిస్తున్నారు. గ్రామాలను పట్టించుకునే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేదలకు ఉచిత బియ్యం ఇస్తుంటే, కిలోకి 35 రూపాయల్లో 33 రూపాయలు కేంద్రమే భరిస్తోంది. రాష్ట్రం కేవలం రెండు రూపాయలు మాత్రమే ఇస్తోంది" అని వివరించారు. ప్రతి గ్రామంలో బిజెపి తరఫున అభ్యర్థులను బరిలో దింపి, వారిని గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు. వైకుంఠధామాలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం చేసిన సహకారాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని స్థానిక ఎన్నికల్లో సర్పంచ్లను వివిధ గ్రామాలలో అన్ని స్థానాలను బిజెపి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్త డీసీసీ అధ్యక్షుడికి అభినందనల వెల్లువ"

మహబూబ్ నగర్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ కొత్త అధ్యక్షుడిగా నియమితులైన సంజీవ్ ముదిరాజ్‌కు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మరేపల్లి సురేందర్ రెడ్డి (ఎం ఎస్ ఆర్) కొత్త బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ ముదిరాజ్‌కు అభినందనలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలను ఉత్తేజపరచడంలో కొత్త నేతృత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఎం ఎస్ ఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీలో సమిష్టి నాయకత్వం, బలోపేతమైన వ్యూహాలు, ప్రజల సమస్యలపై పాదయాత్రలు, బూత్ స్థాయి బలోపేతం వంటి అంశాలపై ఈ సందర్భంగా నాయకులు చర్చించారు.

ఈ కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బెక్కరి అనితమ్మ, కాంగ్రెస్ నాయకుడు బెక్కరి మధుసూదన్ రెడ్డితో పాటు హన్వాడ మండల కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# ఎన్నికల సామగ్రి పంపిణీపై నిఘా

- గ్రామ పంచాయతీలకు మెటీరియల్ సమయానికి చేరాలి : అదనపు కలెక్టర్ ఆదేశాలు
- సంఖ్యాక్రమంగా 82 అంశాల ప్యాకింగ్‌పై ప్రత్యేక దృష్టి

మహబూబ్ నగర్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ మెటీరియల్ అన్ని కేంద్రాలకు సమయానికి, సక్రమంగా చేరేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ ఆదేశించారు.

శని వారం ఆయన మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని అల్లిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని, ఎంపీడీవోతో కలిసి సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి మార్గదర్శకాలు అందజేశారు. తరువాత మహమ్మదాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నామినేషన్ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులు నిబంధనలు పాటిస్తూ అభ్యర్థుల నామినేషన్‌లను స్వీకరించాలని సూచించారు. మహమ్మదాబాద్



ఎంపీడీవో కార్యాలయంలో నిల్వ ఉంచిన ఎన్నికల సామగ్రిని పరిశీలించిన అదనపు కలెక్టర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న ప్రతి పోలింగ్ కేంద్రానికి పంపే 82 ఐటమ్స్‌ను ప్యాక్ చేసే విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా మెటీరియల్‌ను పంపిణీ చేసే ముందు రెండు సార్లు చెక్ చేయాలని, పోలింగ్ డే నాడు ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు సిద్ధత ఉండాలని ఎంపీడీవో మరియు తహసీల్దార్‌కు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగేందుకు పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

